నేటి దినపత్రిక
సూర్య
శుక్రవారం15
డిసెంబర్ 2023
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు


# చంద్రబాబు వి రాజకీయ డ్రామాలు

... ఆయన దగ్గర చెప్పించుకోవాల్సిన ఆగత్యం ప్రభుత్వంకు లేదు
... ప్రతి ఒక్కరైతును ఆదుకుంటాం
.. రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్)** ఒకవైపు తుఫాను వచ్చి రైతుల నష్టపోతుంటే మరోవైపు ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పై విమర్శలు చేస్తూ రాజకీయ డ్రామాలు చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నెల్లూరు నగరంలోని వ్యవసాయ శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల మిచౌంగ్ తుఫాను కు నష్టపోయిన ప్రతి ఒక్క రైతును ఆదుకుంటామనితెలిపారు. ప్రకృతి విపత్తుల్లో రాజకీయాలు చేయడం ప్రతిపక్షాలకు తగదన్నారు. తుఫాన్లను ఒంటి చేత్తో ఆపుతామనే ప్రచార పటాటోప కార్యక్రమాలకు తాము దూరమని, ప్రాణ ఆస్తి నష్టాలను ఏ మేరకు నివారించగలమనే ఆలోచనతో పూర్తి సన్నద్ధతతో ఉన్నామన్నారు. అందుచేతనే ముఖ్యమంత్రి స్థాయిలో ఎప్పటికప్పుడు చేసిన సమీక్షలు, అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం, తగు ఆదేశాలు జారీ చేయడం వంటి చర్యలతో నెల్లూరు జిల్లాలో ప్రాణ, పశు నష్టం సంభవించలేదన్నారు.

తుఫాన్లో రైతుల నష్టపోయి ఇబ్బందులు పడుతుంటే మన వైపు ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు తన రాజకీయ లబ్ధి కోసం అర్థం లేని విధంగా విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. ఆయన దగ్గర చెప్పించుకోవాల్సిన ఆగత్యం లేదని ధ్వజమెత్తారు. చంద్రబాబుకు అధికారం లేక మతిభ్రమించిందని విమర్శలు సంధించారు. తొమ్మిదేళ్ల అధికారంలో ఉన్న చంద్రబాబు రైతులకు ఏం చేశాడో చెప్పాలని కాకాని డిమాండ్ చేశారు.

. అదేవిధంగా పంట నష్టపోయిన రైతులకు సీజన్ ముగిసేలోగా నష్టపరిహారం చెల్లిస్తున్నామన్నారు. 80 శాతం సబ్సిడీతో విత్తనాలు అందిస్తున్నామన్నారు. ప్రజలను ఆదుకోవాలనే చిత్తశుద్ధి గల ప్రభుత్వం తమదని, విపత్తు నిబంధనలను సైతం సడలించి రైతులకు అన్ని విధాల అండగా ఉంటామన్నారు.

## వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష-నగర ఎమ్మెల్యే అనిల్.



**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోనిరంగనాయకులపేట నందు గల శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై నగర శాసనసభ్యులు పి.అనీల్‌కుమార్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండ అధికారులు సమన్వయంలో పని చేయాలని సూచించారు. అనంతరం వైకుంఠ ఏకాదశి ఆహ్వానపత్రిక కరపత్రాలను ఆవిష్కరించారు. డిసెంబర్ 23న ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని వచ్చే వేలాది భక్తులకు ఎటువంటి ఇబ్బందులు, అసౌకర్యాలు కలగకుండా అన్నీరకాల జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుంజి జయలక్ష్మి, షేక్ అస్మ, ఏ.పి. ఆగ్రో డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొణిదల సుధీర్, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు ఇలపాక శివకుమార్‌ఆచారి, మంచికంటి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## 20 వరకు పొదుపు వారోత్సవాలు



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)** జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా విద్యుత్ వినియోగదారులకు అవగాహన కల్పించుటకు గురువారం నుండి 20 తేది వరకు విద్యుత్ పొదుపు వారోత్సవాలు జరుగుతాయని దీనికి సంబంధించిన పోస్టర్లను మరియు కరపత్రికలను జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ ఐఏఎస్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ ఇంజనీర్ వి విజయ గారు వ్యక్తిగత ఇంజనీర్ టెక్నికల్ బాలచంద్ర డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ ,కిరణ్ అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మి, చిన్నయ్య, గోపి, సుకుమార్, నస్రుల్లా, మరియు సిబ్బంది పాల్గొన్నారు




# మార్పు కోసం ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలి

### సమర్థవంతమైన వ్యక్తులను ఎన్నికల్లో గెలిపించాలి

### -జై భీమ్ పార్టీ వ్యవస్థాపకుడు శ్రావణ్ కుమార్



నెల్లూరు, కలెక్టరేట్, ( మేజర్ న్యూస్)సమాజంలో ఆర్థిక అసమానతలు లేకుండా అట్టడుగు వర్గాలకు కూడా న్యాయం కలిగే విధంగా ఉంటే సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు అడుగులు వేయాలని జై భీమ్ పార్టీ వ్యవస్థాపకుడు మాజీ న్యాయమూర్తి, ప్రస్తుత హైకోర్టు న్యాయవాది, జై భీమ్ రావు భారత్ పార్టీ వ్యవస్థాపక అధినేత జడ శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని టౌన్ హాల్లో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూఅంబేద్కర్ భావజాలంతో పాలన చేయగల సమర్థవంతమైన వ్యక్తులను పార్టీలను రానున్న ఎన్నికలలో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిపాలించిన వారిలో ప్రముఖ 3పార్టీలు ఉన్నాయన్నారు. పైమూడు పార్టీలు కూడా స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే కుర్చీలాట ఆడారని అన్నారు. గడచిన 2019 నుండి నేటి వరకు సుమారు వంద మందికి పైగా దళిత బహుజనుల ఆత్మగౌరవాలు పూర్తిగా కోల్పోవడంతో పాటు కొందరు ఈ లోకాన్ని శాశ్వతంగా విడిచారని చెప్పారు. వారిలో డాక్టర్ సుధాకర్, అబ్దుల్ కలాం లాంటి వాళ్లు అనేకమంది ఉన్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. 2014 నుండి 19 వరకు రాష్ట్రాన్ని పాలించిన చంద్రబాబు మరియు 2019 నుండి నేటి వరకు రాష్ట్రాన్ని పరిపాలించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి లకు ప్రజలను ఓటు వేయమని అడిగే హక్కు కోల్పోయారని అన్నారు. హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ అధ్యక్షుడు మైనంపాటి ఏసురత్నం, అరుణ్ కుమార్, పాములేటి, బి ఎన్ రాజు, కలివెల ఎలీషా కుమార్ తదితరులు పాల్గొన్నారు

# తుఫాను బాధితులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం.



నాయుడుపేట (మేజర్ న్యూస్): ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన తుఫాను బాధితులను ఆదుకోవడంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం విమర్శించారు. నాయుడుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం నాడు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్ మరియు పార్టీ సీనియర్ నాయకులు శిరసనంబేటి విజయభాస్కర్ రెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో నష్టపోయిన ప్రజలను ఆదుకోవడంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితుల కష్టాలను తెలుసుకోకుండా పైపై పర్యటన నిర్వహించి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నరసింహ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎందుకు విఫలమైందో చెప్పాలని డిమాండ్ చేశారు. తుఫాను బాధితులను పూర్తిగా ఆదుకునే వరకు తెలియజేయడం పార్టీ పోరాటం చేస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నరసింహ యాదవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శిరసనంబేటి విజయభాస్కర్ రెడ్డి, గూడూరు సుధీర్ రెడ్డి మొదలగు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాలలో టోర్నమెంట్స్, వికసిత్‌భారత్ ఏర్పాట్లు పరిశీలించిన ఎంపిడివో



ఆత్మకూరు,మేజర్‌న్యూస్: ఆత్మకూరు మండలం వాసిలిలోని ప్రాథమిక పాఠశాలలో ఆడుదాం ఆంధ్రా టోర్నమెంట్స్, వికసిత్‌భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లను గురువారం స్థానిక ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ పరిశీలించారు. పాఠశాల ఆవరణ, గదులు, నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించి పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈరెండు కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు. అందరినీ భాగస్వామ్యులను చేయాలని, ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని ఐజాక్‌ప్రవీణ్ కోరారు. ఈనెల15వతేదీనుండి ఈకార్యక్రమాలు నిర్వహించాల్సి ఉందన్నారు. అనంతరం ఆయన పాఠశాలలో మధ్యాహ్నభోజనం (జగనన్నగోరుముద్ద)ను పరిశీలించారు. భోజన నాణ్యత, రుచి, మోతాదు, మెనూ తదితర అంశాలను ఆయన నిశితంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ తప్పక పాటించాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షేక్ పర్విన్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని వసుంధరాదేవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్‌భారత్ సంకల్పయాత్ర

# నేటినుండి



ఆత్మకూరు,మేజర్‌న్యూస్: ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో ఈనెల15వతేదీనుండి 26వతేదీవరకు వికసిత్‌భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహిస్తామని స్థానిక ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, ఆయా పథకాల ద్వారా ఏమేరకు లబ్ధి చేకూరిందో పరిశీలించడం, ఎవరైనా అర్హులుంటే వారికి ఆయా పథకాలు వర్తింపజేసేలా భాగస్వాములను చేయడం తదితర అంశాలు ఈకార్యక్రమ లక్ష్యమన్నారు. పథకాలు ప్రజలకు వివరించడానికి, రైతులకు ఉపయోగపడే డ్రోన్‌లగురించి,మొబైల్ వ్యాన్ లగురించి తెలియజేయడానికి ఈకార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంపిడివో తెలిపారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు తదితరులందరూ ఈకార్యక్రమాల్లో పాల్గొనాలని ఐజాక్‌ప్రవీణ కోరారు. 15వతేదీ శుక్రవారం మధ్యాహ్నం 2గంటలకు మండలంలోని వాసిలిలో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఎంపిడివో పేర్కొన్నారు. అందరూ హాజరుకావాలని ఆయన కోరారు.

### పునరుత్పాదక ఇంధన వనరుల వివరాలు ఇవ్వండి - తిరుపతి ఎంపీ గురుమూర్తి

### వాతావరణంలో మార్పులకు అనుగుణంగా దేశంలో పునరుత్పాదక ఇంధన వనరులు అభివృద్ధి చేయాలి



తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్ ప్రపంచ వ్యాప్తంగా వాతావరణంలో వస్తున్న మార్పులు, పెరుగుతున్న ఇంధన వినియోగ అంశాలను దృష్టిలో ఉంచుకుని నూతన రంగాల్లో పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం పెరిగేలా చూడాలన్న లక్ష్యంతో నేడు పార్లమెంటులో ఎంపీ మద్దిల గురుమూర్తి ఈ ప్రశ్నను సంధించారు. పునరుత్పాదక ఇంధన వనరులలో సముద్రపు అలల శక్తి ద్వారా ఇంధన తయారీని ఒకటిగా కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొందా, అలాగే దేశంలో ఏవైనా అదనపు అనుకూల పునరుత్పాదక ఇంధన వనరులు గుర్తించబడినవా లేదా అభివృద్ధి చేయబడినవా అలా అయితే దాని వివరాలు మరియు కాకపోతే దానికి గల కారణాలు తెలుపగలరు అంటూ తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ప్రశ్నించగా అందుకు సమాధానంగా కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ఆర్.కె.సింగ్ సమాధానమిస్తూ పునరుత్పాదక ఇంధన వనరులలో టైడల్ ఎనర్జీ ఒకటిగా గుర్తించబడినది అని చెబుతూ, టైడల్ ఎనర్జీ అనేది సముద్రంలోని అలల ఆటుపోట్లని ఉపయోగించి వివిధ సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించి టైడల్ ఎనర్జీని విద్యుత్తుగా మార్చవచ్చని మరియు ఇది ఊహించిన స్థిరమైన ప్రయోజనాన్ని కలిగి ఉంటుందని తెలియజేశారు. అలాగే సౌరశక్తి, పవన శక్తి, హైడ్రో ఎనర్జీ, బయో-ఎనర్జీ, తరంగ శక్తి ద్వారా ఎనర్జీ, వేస్ట్ టు ఎనర్జీ మరియు జియోథర్మల్ ఎనర్జీ దేశంలోని అనుకూల పునరుత్పాదక ఇంధన వనరులుగా గుర్తించబడ్డాయని తెలియజేశారు. 30.11.2023 వరకు సౌరశక్తి రూపంలో 72.31 గిగావాట్స్, గాలిమరల రూపంలో 44.56 గిగావాట్స్, జలశక్తి రూపంలో 51 .86 గిగావాట్స్ బయోమాస్ రూపంలో 10.83 గిగావాట్స్ సామర్థ్యం కలిగి ఉన్నామని తెలియజేశారు.

### కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేసినందుకు సీఎంకు ధన్యవాదాలు


సీతారామపురం మేజర్ న్యూస్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో కాంట్రాక్టు ఉద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని వారిని రెగ్యులర్ చేసినందుకుగాను కాంట్రాక్టు ఉద్యోగులు ఎప్పుడు ముఖ్యమంత్రికి రుణపడి ఉంటారని ఉదయగిరి నియోజకవర్గ ఎన్జీవో కార్యదర్శి శేఖర్ రాజు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాంట్రాక్టు ఉద్యోగాలు చేసుకుంటూ ఉండేవారమని ముఖ్యమంత్రి జగన్ దయవల్ల రెగ్యులర్ అవడం సుభ పరిణామం అని తెలిపారు. ఈ సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

### విజయనగరం జిల్లా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ఘన సత్కారం.

గూడూరు రూరల్ .మేజర్ న్యూస్ . విజయనగరం జిల్లా ఎమ్మెల్సీ ఇందుకూరు రఘురాజు తిరుమలకు పాదయాత్రలో భాగంగా గూడూరు విచ్చేసిన సందర్భంగా శాసనమండలి సభ్యులు శ్రీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి స్వాగతం పలికినారు. గూడూరు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు గూడూరు టవర్ క్లాక్ వద్ద ఆయనకు శుభాకాంక్షలు తెలిపి. శాలువాతో సత్కరించారు. గూడూరు నుండి వెంకటగిరి మీదుగా తిరుమలకు చేరుకుంటారని వైసిపి నాయకులు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమములో బసివి రెడ్డి అశోక్ రెడ్డి .బట్ట గోపి యాదవ్ . అన్నం మురళి. పూర్ణచంద్ర . జమల్ల వాసు మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ భూతించార్జిని వైసిపి నేత చెట్టుకు కట్టేసి కొట్టారు







**మేజర్ న్యూస్ కలిగిరి** కలిగిరి మండలం రాజుపాలెం వద్ద జరిగిన పట్టాల పంపిణీలో చేలారేగిన వివాదంనిన్న జరిగిన పట్టాల పంపిణీలో తనకుసంబంధించిన పట్టని ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించిన టిడిపికి చెందిన తన్నీరు రమేష్ ఇక్కడ అంతా తాము ఇష్టం అంటూ నేను చెప్పిందే ఇక్కడ వేదం అంటున్నా వైసీపీ నేత చుండి మనోహర్ రెడ్డి నిన్న ప్రశ్నించినందుకు ఇవ్వాళ ఉదయం ఇంటి నుంచి బయలుదేరి కృష్ణారెడ్డిపాళెంకి వెళుతున్న తన్నీరు రమేష్ ను దారిలో అడ్డగించి చెట్టుకు కట్టేసి కొట్టిన వైసీపీ నేతలుకేవలం పట్టాల పంపిణీలో జరిగిన అక్రమాలపై నిలదీసినందుకే దాడి చేసినారు అంటూ వాపోతున్న బాధిత కుటుంబ సభ్యులు వైసీపీ నాయకుడు నుండి మా కుటుంబని కాపాడాలని వేడుకుంటున్న భాదితుడు.

## క్రీడా ప్రతిభను వెలికి తీయాలి.



**విడవలూరు మేజర్ న్యూస్.** గ్రామీణ స్థాయి క్రీడాకారులు దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చొరవ తీసుకుంటున్నట్లు కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అన్నారు మండల కేంద్రమైన విడవలూరు ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అన్ని పంచాయతీలకు క్రీడా సామాగ్రిని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారులు ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇది చక్కని అవకాశం అన్నారు క్రీడాకారుల ప్రతిభ మౌలిక వసతులు లేని కారణంగా కుంటుబడి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు దీనిని గ్రహించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి క్రీడాకారుల ప్రతిభను వెలుగు తీసేందుకు అన్ని వసతులు కల్పించి క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు మండల స్థాయిలో గెలిచిన క్రీడాకారులు నియోజకవర్గస్థాయిలోనూ జిల్లా స్థాయిలోనూ చివరకు రాష్ట్రస్థాయిలో కూడా పోటీలు నిర్వహిస్తారని తెలిపారు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ వీరు చలపతిరావు మండల కన్వీనర్ బెజవాడ గోవర్ధన్ రెడ్డి జెడ్పిటిసి తుమ్మల లక్ష్మయ్య నాయకులు అచ్యుత్ కుమార్ రెడ్డి నవీన్ కుమార్ రెడ్డి వెంకటసుబ్బారెడ్డి నాగేశ్వరరావు భాను రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# శ్రీ అమరానంద స్వామిని దర్శించుకోండి...



### 200మందికి అన్నదానం..

### దాత. ఆర్ఎంపి.తిరుపతి రెడ్డి..

**సంగం.మేజర్ న్యూస్.** మండల కేంద్రమైన సంగం తిరుమన తిప్ప,కావలి కాలువసమీపంలో వెలసి ఉన్న శ్రీ అమరానంద స్వామి ని దర్శించుకొని ఆయనకు పాత్రులు కావాలని ఆయన సేవకులు ఆర్ఎంపీ డాక్టర్.తిరుపతి రెడ్డి,వెంకటేశ్వర్లు నాయుడు,పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం శ్రీ అమరానంద స్వామి వద్ద వంద మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా నలుమూల నుంచి వచ్చిన భక్తులు కొబ్బరికాయలు కొట్టి హారతులు ఇచ్చి మ్రొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తిరుపతిరెడ్డి వీడియోతో మాట్లాడుతూ గత 60 సంవత్సరాల నుండి అమరానంద స్వామి పూజలు అందుకుంటున్నాడని వారు తెలిపారు. ఆయన బ్రతికున్న సమయంలో నెల్లూరు విఆర్సి వద్ద గత 60 సంవత్సరాల క్రితం ఈ అమరానంద స్వామిని చాక్లెట్ స్వామి అని పిలిచే వారిని తెలిపారు.అప్పట్లో నెల్లూరు వి ఆర్ సి.చాకలి వీధిలోనిదత్తాత్రేయ ఆశ్రమం లో ఉండేవారిని, అక్కడ చిన్నపిల్లలకు చాక్లెట్ ఇచ్చేవారని ,తెలిపారు. అలాగే ఎవరైనా దాతలు ముందుకు వచ్చి డబ్బు రూపేనా ఇస్తే తీసుకునేవాడు కాదని,కేవలం ఒక్క రూపాయి ఇస్తేనే తీసుకునేవాడని తెలిపారు. సంగం కావలి కాలువ వద్ద శ్రీ అమరానంద స్వామి ఆశ్రమం ఉందని ఆశ్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చి తమ కోరికలు తీర్చుకుంటున్నారని ఆయన తెలిపారు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి అన్నదానం కొరకు ఆశ్రమం డెవలప్మెంట్ కొరకు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఆశ్రమం డెవలప్ అయితే నిత్య అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఇప్పుడైతే ప్రతి గురువారం 200 మందికి ఒక్కొక్క దాత అన్నదానం నిరుస్తున్నట్లు తెలిపారు. ఈ ఆశ్రమంలో గత 50 సంవత్సరాలు నుంచి ఒక మర్రి చెట్టుకలదు. ఆ మర్రి చెట్టుకు ఊడలు రాకూడదని అమరానంద స్వామి ఒక్క మాట చెప్పగానే ఊడలు రాకుండా నిలిచిపోయిందని తెలిపారు. ఎక్కడైనా మరుచుట్టుకు ఊడలు వస్తాయని, ఈ ఆశ్రమంలో ఉన్న మరుచుట్టుకు ఓడలు రావని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఆశ్రమానికి ప్రతి ఒక్కరు ఆహ్వానితులే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోసా ఏడుకొండలు,కుసుమ, మహిళల భక్తులు, పురుష భక్తులు, ఎక్కువ మంది పాల్గొన్నారు.

# శాస్త్రోత్తంగా ఆలయ జీర్ణోద్ధరణ.



### - పాల్గొన్న ఎమ్మెల్యే ప్రసన్న.

**విడవలూరు మేజర్ న్యూస్.** మండల కేంద్రమైన విడవలూరు లోని కామాక్షి నగర్లో వెలసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ జీర్ణోద్ధరణ గురువారం నిర్వహించారు ఈ సందర్భంగా తోలత సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం బింబ శికర ప్రతిష్ట కార్యక్రమాలను చేపట్టారు. అలాగే కుంభాభిషేక కార్యక్రమాన్ని చేపట్టిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాడి సంధాన, కలాన్యాస హెూమం, పూర్ణాహుతి, హారతి నివేదన అనంతరం కళ్యాణం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ప్రత్యేక పూజలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఉభయకర్తలగా పాశం శ్రీహరి రెడ్డి అమర్నాథ్ రెడ్డి వ్యవహరించగా అర్చకులు స్థానికులు పాల్గొన్నారు

# ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిన మంత్రి కాకాణి...



**పొదలకూరు మేజర్ న్యూస్..** మండలం లో సూరాయపాలెం గ్రామంలో గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి లబ్ధిదారులకు ఇంటి స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూరాయపాలెం గ్రామంలో 212 ఇళ్ల పట్టాలను పంపిణీ చేశామన్నారు. గతంలో పట్టా పంపిణీ చేస్తే, చేతుల్లో పట్టా మాత్రమే ఉండేదని, కేటాయించిన స్థలంలోకి వెళ్లలేని పరిస్థితి ఉండేదన్నారు. పట్టా ఇచ్చిన రోజే కేటాయించిన స్థలాన్ని చూసుకొనే అవకాశాన్ని కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంచి పనులు చేయకుండా, టిడిపి నాయకులు అడ్డుకుంటున్నారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారనే భయంతో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలను, ఎందరో ముఖ్యమంత్రులను చూశారు కానీ, ప్రజల గురించి ఆలోచించే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మొలకలపూడిలో తుఫాను సాయం నగదు పంపిణీ.

### సచివాలయ కన్వీనర్ సుంకర కృష్ణ యాదవ్,ఎంపీటీసీ

### తుపాకుల పొండమ్మ చేతుల మీదుగా అందజేత.

**చిట్టమూరు మేజర్ న్యూస్** చిట్టమూరు మండలం మొలకలపూడి గిరిజనులకు తుఫాను సాయం నిధులను స్థానిక సచివాలయ కన్వీనర్ సుంకర కృష్ణ యాదవ్, ఎంపీటీసీ సభ్యురాలు తుపాకుల పొండమ్మ గురువారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కృష్ణ యాదవ్ మాట్లాడుతూ పేదలకు అండగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.ఇప్పటికే తుఫాను సాయం ద్వారా కొన్ని బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారన్న ఆయన



మొలకలపూడిలో వందకు పైగా గిరిజన కుటుంబాలకు ఆర్థిక సాయం అందించమన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక వీఆర్వో సునయన,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.

## తుఫాన్‌బాధితులకు 6.45లక్షల ఆర్ధికసాయం పంపిణీ -ఆర్డీవో మధులత

### -279 కుటుంబాలకు సరుకుల పంపిణీ

### -ఆర్డీవో మధులత



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు డివిజన్‌లోని తుఫాన్ ప్రభావిత మండలాల్లోని బాధిత కుటుంబాలకు నిత్యావసరసరుకులు, 6.45లక్షల రూపాయల నగదు సాయం పంపిణీ చేశామని స్థానిక ఆర్డీవో కె.మధులత వెల్లడించారు. మండలంలో ఇటీవల తుపాన్ ప్రభావంతో అనేక కుటుంబాల ఇళ్ళు దెబ్బతినడం, నీరు ప్రవేశించడం, సురక్షిత ప్రాంతాలకు, రక్షణ భవనాల్లోకి తరలించడం తెల్సిందే కాగా తుఫాన్ అనంతరంగా సర్వేద్వారా సేకరించిన ప్రకారం ఆత్మకూరు, సంగం, అనంతసాగరం,చేజర్ల, కలువాయి మండలాల్లో 279 కుటుంబాలను గుర్తించామని, ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం వారికి 20కెజిల వంతున బియ్యం, ఒక కెజి కందిపప్పువంతున పంపిణీ చేశామని, 2500రూపాయలవంతున నగదును కూడా పంపిణీ చేశామని ఆర్డీవో మధులత వెల్లడించారు. 279కుటుంబాలకు చెందిన 763మంది తుఫాన్‌తాకిడికి గురయ్యారని ఆమె తెలిపారు. సంగం మండలంలోని తరుణవాయిలో 16కుటుంబాలకు 40వేల రూపాయలు, అన్నారెడ్డిపాళెంలో 26కుటుంబాలకు 54500, కోలగట్లలో 12కుటుంబాలకు 27000, వంగల్లులో 23కుటుంబాలకు 53వేలు, జెండాదిబ్బలో 37కుటుంబాలకు 88వేలు, పెరమనలో 8కుటుంబాలకు 18500, సిద్దీపురంలో 7కుటుంబాలకు 16000, దువ్వూరులో 13కుటుంబాలకు 28000, పడమటిపాళెంలో 8కుటుంబాలకు 18500, ఆత్మకూరు మండలం కరటంపాడులో 30కుటుంబాలకు 75000, బండారుపల్లిలో 4కుటుంబాలకు 10000, అనంతసాగరం మండలం దేవరాయపల్లిబిట్1లో 22కుటుంబాలకు 43000, కచేరిదేవరాయపల్లిలో 24కుటుంబాలకు 60000, రేవూరులో 26కుటుంబాలకు 62000, చేజర్ల మండలంలోని చెల్లపునాయుడుపల్లిలో 14కుటుంబాలకు 30500, పెరుమాళ్ళపాడులో 2కుటుంబాలకు 5000, కలువాయి మండలం బ్రాహ్మణపల్లిలో 7కుటుంబాలకు 16000రూపాయలవంతున నగదు పంపిణీ చేశామని ఆర్డీవో మధులత పేర్కొన్నారు.

## పాఠశాలకు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కుర్చీల బహూకరణ



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలం బండారుపల్లిలోని పాఠశాలకు అదేగ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కర్ణం కార్తీక్ తనవంతు విరాళంగా నాలుగు కుర్చీలను బహూకరించారు. ఆయన పాఠశాలలో ఉపాధ్యాయుల సౌకర్యార్ధం తన స్వంత నిధులతో నాలుగు కుర్చీలను సమకూర్చి గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.పెంచలయ్యకు అందజేశారు. ఈసందర్భంగా దాత కార్తీక్‌ను ప్రధానోపాధ్యాయుడు, సహోపాధ్యాయులు ఐ.చంద్రమోహన్‌రెడ్డి, ఆర్.రామసుబ్బారెడ్డి, మధుసూధనరావులు శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

# అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలపట్ల నిర్లక్ష్యం విచారకరం





### ఉద్యమాలను అణచివేయడం దుర్మార్గం

### కొనసాగుతున్న సమ్మె, మోకాళ్ళపైనిలబడి నిరసన

### పలుపార్టీల,సంఘాల సంఘీభావం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** న్యాయమైన తమ కోర్కెల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం విచారకరమని, ఉద్యమాలను అణచివేసే చర్యలు దుర్మార్గమని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చాలని,తెలుగుదేశం, సిపిఎం, సిఐటియు, అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్ హెల్పర్స్ యూనియన్ నేతలు తీవ్రస్థాయిలో డిమాండ్‌చేసి ప్రభుత్వ వైఖరిపట్ల ధ్వజమెత్తారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధనకోసం మంగళవారం నుండి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విధులకు హాజరుకాకుండా ప్రారంభించిన నిరవధిక సమ్మెకు గురువారానికి 3వరోజుకు చేరుకొని కొనసాగుతోంది. వారంతా మోకాళ్లపై నిలబడి నిరసన వినూత్నంగా తెలిపారు.ఇందులో భాగంగా వారంతా ఆత్మకూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వవైఖరిపట్ల వారంతా నిరసనతో గళమెత్తి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే ఆమోదించాలని వారు నినదించారు. అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆత్మకూరు ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ, ఈసమ్మెకు సంఘీభావంగా పాల్గొన్న తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, సిఐటియు డివిజన్ కార్యదర్శి జి.శివప్రసాద్,మండల కార్యదర్శి కొండమూరు హజరత్తయ్య,అధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య, కౌన్సిలర్ షేక్ గౌస్‌బాషా, మాజీ కౌన్సిలర్ ఖాదర్‌బాషా, పట్టణ సిపిఎం కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, జిల్లా కౌలురైతులసంఘ ఉపాధ్యక్షుడు జి.లక్ష్మీపతి, తదితరులు ప్రసంగించారు. తీవ్ర ఆవేదనలో ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు సమ్మెబాటకు నిర్ణయించుకొని మంగళవారం నుండి విధులకు హాజరుకావడం లేదని, అయినా ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత దారుణమని, సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్ల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి నిర్వహించాలని ఆదేశించడం , ఉద్యమాన్ని అణచివేయబూనడం దుర్మార్గమని వారు తీవ్రంగా విమర్శించారు. తెలంగాణా కన్నా అదనంగా మనరాష్ట్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులకు వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి పట్టించుకోలేదని, సుప్రీమ్‌కోర్టు తీర్పుప్రకారం గ్రాట్యుటి అమలు చేయడం లేదని, పూర్తిసమయం కేటాయించి విధులు నిర్వహిస్తున్నా అంగన్‌వాడీలు కనీసవేతనాలకు నోచుకోవడం లేదని, ఎన్నిదపాలు ఆందోళనలు చేసినా ఏమాత్రం ఫలితమివ్వలేదని, దాంతో అనివార్యమై నిరవధిక సమ్మెకు దిగాల్సివచ్చిందని వారు తెలిపారు. పెరుగుతున్న నిత్యావసరసరుకుల ధరలు, విద్యుత్, ఆర్టీసీ చార్జీలు తదితరాల దృష్ట్యా తమకు కనీసవేతనాలివ్వాలని పదేపదే వారు కోరుతూ న్యాయమైన కోర్కెలను ఆమోదించాలని ప్రాధేయపడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. పూర్తిసమయం కేటాయించి ప్రభుత్వం సూచించిన నియమావళిమేరకు విధులు నిర్వహిస్తున్నా తమకు కనీసవేతనాలిచ్చే అంశం మాత్రం పట్టించుకోవడం లేదని యూనియన్ ప్రాజెక్టుకమిటీ కార్యదర్శి రాధ పేర్కొన్నారు. అంగన్‌వాడీలకు తెలంగాణాకన్నా అదనంగా వేతనాలు చెల్లించాలని, రాష్ట్రంలో అంగన్‌వాడీలందరికీ సుప్రీమ్‌కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి అమలుచేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని, మినీసెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీవర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50సంవత్సరాలకు పెంచాలని, రాజకీయజోక్యం అరికట్టాలని, ఎఫ్‌ఆర్‌ఎస్‌ను రద్దుచేయాలని, అన్ని యాప్‌లను ఒకే యాప్‌గా మార్చాలని, సర్వీసులో ఉంటూ మృతిచెందిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, భీమా అమలుచేయాలని, పెండింగ్‌లో ఉన్న సెంటర్ అద్దెలు, టిఏబిల్లులు తదితర బకాయిలను వెంటనే చెల్లించాలని, వేతనంతోకూడిన మెడికల్‌లీవ్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ వయసు 62సంవత్సరాలకు పెంచాలని, గౌరవవేతనాన్ని సిపిఎంఎస్ నుండి తొలగించాలని, అన్ని సంక్షేమపథకాలు అమలుచేయాలని, లబ్దిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరాచేయాలని, ప్రీస్కూల్‌లను బలోపేతం చేయాలన్న డిమాండ్ల సాధనకోసం అంచెలంచెల పోరాటాన్ని తమ యూనియన్ నిర్ణయించిన అనంతరం సమ్మె చేస్తున్నామని రాధ పేర్కొన్నారు. తమ కోర్కెలను ఆమోదించేంతవరకు నిరవధిక సమ్మెకొనసాగిస్తామని రాధ పేర్కొన్నారు. అంగన్‌వాడీల సమ్మె, ఇతర ఉద్యమాలకు తాము సంపూర్ణమద్ధతిస్తామని తెలుగుదేశం రాష్ట్ర నేతలు దావా పెంచలరావు, పులిమి శైలజారెడ్డిలు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు వడ్లమూడి వజ్రమ్మ, కోటేశ్వరమ్మ, చెవుటూరు సురేష్‌బాబు, ప్రజానాట్యమండలి నాయకుడు గద్దర్‌బాబు, ఆర్టీసీ స్టాఫ్‌అండ్‌వర్కర్స్‌ఫెడరేషన్ నాయకులు షేక్ మహ్మదాలీ, భాస్కర్, రిటైర్డ్‌ఎంప్లాయీస్ ప్రతినిధి త్యాగరాజు,అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టారు లీడర్లు కె.రమణమ్మ, కామేశ్వరి, జమీల, విజయలక్ష్మి, ఎస్.విజయమ్మ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్‌పేట,సంగం,చేజర్ల మండలాలలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాన్ని లక్ష్యం మేరకు నిర్వహించాలి

### -సిబ్బంది నిబంధనలు పాటించాలి

### -ఎంపిడివో ఐజాక్‌ప్రవీణ్

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** సచివాలయాన్ని లక్ష్యం మేరకు నిర్వహించాలని, సిబ్బంది నిబంధనలు పాటించాలని, చిత్తశుద్ధిగా విధులు నిర్వహించి ప్రజలకు సేవలందించాలని ఆత్మకూరు ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ సూచించారు. ఆయన గురువారం మండలంలోని వాసిలిలోని గ్రామసచివాలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఆయన రికార్డులు, సచివాలయ నిర్వహణాతీరును నిశితంగా పరిశీలించారు. అనంతరం సిబ్బందినుద్దేశించి ప్రసంగించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, ఉదయం 10.30గంటలలోగా బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలని సూచించారు. ఎవరైనా క్షేత్రపరిశీలనకు వెళ్ళినపుడు తప్పకుండా మూవ్‌మెంట్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఎండివో వారికి సూచించారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 3నుండి5గంటల వరకు స్పందన కార్యక్రమం నిర్వహించాలని, జగనన్నకుచెబుదాం ద్వారా వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని ఐజాక్‌ప్రవీణ్ ఆదేశించారు. వికసిత్‌భారత్‌సంకల్ప యాత్ర, ఆడుదాం ఆంధ్రా తదితర కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని ఎండివో కోరారు. స్థానిక మండలపరిషత్ పాఠశాలలో ఈరెండు



కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లను ఎండివో పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో పంచాయతీకార్యదర్శి పర్విన్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని వసుంధరాదేవి, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కె ఎమ్ ఆర్ కన్వెన్షన్ సెంటర్ లో ఆత్మీయ సమావేశం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య.




నాయుడుపేటలోని కె ఎమ్ ఆర్ కన్వెన్షన్ సెంటర్ నందు శుక్రవారం ఉదయం 10:00గంటలకు సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ఆత్మీయ సమావేశం నిర్వహించుచున్నారు. కావున సూళ్లూరుపేట నియోజకవర్గంలోని పెద్దలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు మునిసిపల్ చైర్మన్లు, మండల కన్వీనర్లు, జె సి ఎస్ కన్వీనర్లు, అన్ని మండలాల సర్పంచ్ లు, పంచాయితీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మిత్రులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పిలుపునిచ్చారు.

## జి చెర్లోపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**ఉదయగిరి మేజర్ న్యూస్**మండల పరిధిలోని జీ చెర్లోపల్లి గ్రామంలో నియోజకవర్గ టిడిపి నాయకులు కాకర్ల ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో గురువారం ఎన్టీఆర్ సంజీవిని ఆరోగ్య రథం ద్వారా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ శిబిరం వైద్యులు 123 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు అనంతరం వైద్య సేవలు అందుతున్న తీరు గ్రామంలో సమస్యలను ట్రస్ట్ ప్రతినిధులు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ట్రస్ట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## వాకాడు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కె.పవన్ కుమార్




**వాకాడు మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా వాకాడు నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా కె.పవన్ కుమార్ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. వాకాడు సబ్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న యం.రఘునాథ్ నాయుడుపేటకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో గూడూరు వన్ టౌన్ నుంచి ఎస్సైగా ఉన్న కె.పవన్ కుమార్ వాకాడు ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించారు.

## నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన సంతోష్ రెడ్డి.



**మేజర్ న్యూస్, కలిగిరి** కలిగిరి మండలం కలిగిరి రక్షక భటుల నిలయం కు నూతనంగా అనంతసాగరం పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై కలిగిరి పోలీస్ స్టేషన్ కు గురువారం ఎస్సై సంతోష్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఎటువంటి సమస్యలు ఉన్న నాకు తెలియపరిచిన నేను తక్షణమే పరిష్కరించెదను అన్నారు అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో ఎటువంటి సమస్యలు ఉండకూడదని ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని ఎటువంటి అవాంఛనీయ సమస్యలు చేసిన కఠిన చర్యలు తప్పవని ఆయన తెలిపారు.

# నష్టపోయిన ఏ ఒక్క రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు





## సాయం చేయడానికి జగనన్న ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది

## కేంద్ర బృందం పర్యటనలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** సూళ్లూరుపేట నియోజకవర్గంలో మీచౌంగ్ తుఫాన్ నష్ట ప్రభావిత, ముంపు ప్రాంతాలలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో కేంద్ర బృందం పర్యటించింది. తమ ప్రాంతాన్ని ఆదుకోండి రైతుల పక్షాన నిలవండి పూర్తి నష్ట నివారణను అంచనా వేసి మా పక్షాన నిలవండి అని ఎమ్మెల్యే కిలివేటి కోరారు. తమ నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని విధంగా తుఫాను నష్టం జరిగిందన్నారు. పంట పొలాలు చెరువులు రోడ్లు ఆస్తి నష్ట అంచనా నివేదికను కేంద్ర బృందానికి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నివేదించారు. నష్ట అంచనా వ్యయాన్ని తాము నివేదించిన నివేదికను అనుసరించి పరిశీలించండి అని అధికారులకు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. తీవ్రంగా నష్టపోయిన తమ ప్రాంత




ప్రజలకు పూర్తి న్యాయం చేయాలని కోరారు. త్వరలోనే మన ప్రాంత ప్రజలకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కచ్చితంగా మనకు సాయం చేస్తాయని భరోసా ఇచ్చారు. రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంచి చేసే ప్రభుత్వం మీ పక్షాన వుందని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య హామీ ఇచ్చారు.

## తూపిలిపాలెం మత్స్యకారుల గ్రామ కాపుల ప్రమాణస్వీకారం

**వాకాడు మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా వాకాడు మండలం తూపిలిపాలెం లో గురువారం మత్స్యకారుల నూతన గ్రామ కాపుల కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. మొదటి కాపుగా ఆర్కాట్ మహేంద్ర, నడిపి కాపుగా పి గోవిందయ్య, చిన్న కాపు గా వావిలి సుబ్రహ్మణ్యం గెరమ్ కాపు గా గిరి ఎన్నికయ్యారు. కొత్త కాపులను సి పి హేచరీ యాజమాన్యం శాలువాలతో సత్కారించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా హాజరైన వాకాడు మండల పరిషత్ఉపాధ్యక్షులు వి వెంకట రమణయ్య మాట్లాడుతూమత్స్యకారుల గ్రామాల్లోకాపుల వ్యవస్త అనవాయితీగా వస్తుందాన్నారు. తూపిలి గ్రామానికి ఆదర్శ గ్రామం గా పేరు ఉందన్నారు. కొత్త గా ఎన్నికైన కాపు లు గ్రామాభిద్ధికి కృషి చెయ్యాలన్నారు. మత్స్య కారుల సమస్యల విషయంలో కాపులు కలిసి



కట్టు గా పని చెయ్యాలన్నారు.

కాపులను సత్కరించిన బి జె పి నేత పాపారెడ్డి పురుషోత్తం రెడ్డివాకాడు మండలం జమీన్ కొత్త పాలెం గ్రామ పంచాయతీ లోని తూపిలిపాలెం లో కొత్త గా ఎన్నికైన గ్రామ కాపులను భారతీయ జనత పార్టీ గూడూరు నియోజకవర్గం ఇంచార్జి పాపారెడ్డిపురుషోత్తం రెడ్డి సత్కరించారు. నూతన కాపులకు పురుషోత్తం రెడ్డి అభినందనలు తెలియ జేశారు.

## తుఫాన్ బాధితులకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సహాయం అందాల్సిందే.... నేదురు మల్లి రాంకుమార్ రెడ్డి

**డక్కిలి మేజర్ న్యూస్ :** తుఫాన్ ప్రభావానికి తీవ్రంగా నష్టపోయిన ప్రతి ఒక బాధితులకు ప్రభుత్వం అందజేస్తున్న సహాయాన్ని మండల అధికారులు, నాయకులు, వాలంటీర్లు సమన్వయంతో పంపిణీ చేయాలని వెంకటగిరి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి సూచనలతో డక్కిలి తాహిసిల్దార్ రమేష్ బాబు ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా గత వారం రోజులుగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తుఫాన్ బాధితులకు నగదు, నిత్యవసర సరుకులను పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు, గురువారం వెలికల్లు గ్రామపంచాయతీలో జరిగిన తుఫాన్ బాధితుల నగదు పంపిణీలో తాహిసిల్దార్ రమేష్ బాబు, మండల వైస్ ఎంపీపీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ






సర్పంచ్ మచ్చల వెంకటరమణ, సచివాలయ సిబ్బంది పాల్గొనగా, పాతనాలపాడు గ్రామపంచాయతీ ఎస్సీ, ఎస్టీ, నక్కల కాలనీలలో జరిగిన కార్యక్రమంలో దగ్గవోలు సొసైటీ ప్రెసిడెంట్ ఘట్టమనేని శ్రీనివాసులు నాయుడు,రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేష్, వీఆర్వో గురుమూర్తి, సోషల్ మీడియా కన్వీనర్ అనిల్ యాదవ్, స్థానిక వైకాపా నాయకులు శ్రీనివాసులు, నరసయ్య,వాలంటీర్ల తదితరులు పాల్గొన్నారు.

# మోకాళ్ళ మీద నిలబడి నిరసన వ్యక్తం చేసిన అంగన్వాడిలు. సీఐటీయూ.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో గురువారం అంగన్వాడి కోర్కెలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె కావలి ఐసిడిఎస్ కార్యాలయం వద్ద మూడవరోజు కొనసాగుతుంది. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మోకాళ్ళ మీద నుంచొని నిరసన వ్యక్తం చేసిన కార్మికులు. ఈ సందర్భంగా సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, జన విజ్ఞాన వేదిక, ఆర్టిసి,%ూఔఖీ%, యుటిఎఫ్ ,సంఘాలు నాయకులు పాల్గొని వారి మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా పలు సంఘాల నాయకులు మాట్లాడుతూఅంగన్వాడీ టీచర్లు న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పరిష్కరించాలని కోరారు. ఈ సమ్మె వలన గ్రామాలలో గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు, పౌష్టికాహారం అందడం లేదని దీనివలన అనేక ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీ మరియు హెల్పర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కార్మికుల ఉద్యమాలను అదిరింపులు, బెదిరింపులతో అనిచి వేయాలని చూస్తుందని ,ఇలా ఆలోచించిన ప్రభుత్వాలు ఏమి కూడా మనుగడ సాగించలేదని తెలిపారు. ఇది ఈ ప్రభుత్వం గుర్తించి ఇప్పటికైనా అంగనవాడి టీచర్లు మరియు హెల్పర్ల సమస్యలు పరిష్కరించేంతవరకు ఈ సమ్మెను కొనసాగిస్తామని ఇప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే ఈ సమ్మెను రోజు రోజుకి ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంగన్వాడీ టీచర్లను బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వేంకట చినప్పల నాయుడు ఒళ్ళు బలిసి పోరాటం చేస్తున్నారని చేసిన వ్యాఖ్యలను ప్రజాసంఘాలు ముక్తకంఠంతో తీవ్రంగా ఖండించారు. ఇలాంటి వ్యాఖ్యలు అధికార పార్టీలో ఎమ్మెల్యేగా ఉంటూ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ప్రభుత్వం సిగ్గుపడాల్సిన విషయమని పోరాటాల ద్వారానే ఇలాంటి ఎమ్మెల్యేలకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం గౌరవ అధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం టి మాలాద్రి ,సిఐటియు పట్టణ కార్యదర్శి వై కృష్ణమోహన్, డివైఎఫ్ఐ నాయకులు పి శ్రీనివాసులు, జన విజ్ఞాన వేదిక నాయకులు హరినారపరెడ్డి, ప్రజాసంఘాల నాయకులు మరియు అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మూడో రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె




**ఉదయగిరి మేజర్ న్యూస్.** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కరించేంతవరకు సమ్మె విరవించబోమని అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గురువారం ఐసిడిసి ప్రాజెక్టు కార్యాలయం నుండితహసీల్దార్కార్యాలయం వరకుర్యాలీ నిర్వహించారు. కార్యాలయం ఎదుట నినాదాలతో కూడిన నిరసనను వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కాకు వేంకటయ్య మాట్లాడుతూ అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రిటైర్డ్ బెనిఫిట్స్ ను కల్పించాలన్నారు పెండింగ్లో ఉన్న డిఏ లో బకాయిలను వెంటనే చెల్లించాలని అంగన్వాడి వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు అంగన్వాడీల డిమాండ్ ప్రభుత్వం పెడచెవిన పెడితే తెలంగాణలో పడిన గతే ఇక్కడ పడుతుందని హెచ్చరించారు అంగన్వాడీలకు బిఎంఎస్ మద్దతు ప్రకటించిందిఈ కార్యక్రమంలో చాంద్ బేగం మహాలక్ష్మి అంగన్వాడి వర్కర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# మరలా మరలా జగనే మాకు కావాలి అంటున్న ప్రజలు ఎమ్మెల్యే రామిరెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో గురువారం స్థానిక మున్సిపల్ వార్డు 19 లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని అవార్డు మాజీ కౌన్సిలర్ పందింటి కామరాజుతో కలిసి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యేకు పూలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రతి గృహానికి వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రతి ఇంటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఎవరైనా అర్హులు ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే సచివాలయంలో నమోదు చేసుకోవాలని వాటి మీద ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయని ఈ సంక్షేమ పథకాలు బాగున్నాయని కాబట్టి మరల జగనన్నే ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. అంతేకాకుండా వర్షాలు తక్కువ ప్రభావంతో ఉన్నందున సోమశిల డ్యామ్ లో నీటి శాతం 30 టీఎంసీలు ఉన్నందున జరిగిన ఐఎంఏ సమావేశంలో నీటి కొరత ఉందని కావలి నియోజకవర్గం లో డెల్టా ప్రాంతంలో విడుదల చేసేందుకు అధికారులు అంగీకరించారు. అయితే ఇటీవల వర్ష ప్రభావంతో కాలువలు నీటి ప్రవాహం కూడా సోమశిల కు రావడం జరిగింది. అయితే నాల్ డెల్టా అయిన కావలి ఏరియాలో కొంత భాగము కమర్షియల్ క్రాఫ్ ను రైతులు వేసుకోవాలని వర్షము లేక వేరే పద్ద వేస్తే నష్టపోతారని రైతులకు కూడా ఈ అవకాశం కూడా సద్వినియోగం చేసుకోవాలని అంతేకాకుండా కావలి కావలి పట్టణ అభివృద్ధి పనులు కోసం వర్షాల ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న సందర్భంగా నెల్లూరు జిల్లా కలెక్టర్ ను 9 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులకు గ్రాంట్ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని ఇంకా అభివృద్ధి చెందాలి అంటే మరల వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఓట్లు వేసి మరల ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా అవసరం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ద్వితీయ వర్ధంతి సందర్భంగా పాఠశాలకు క్రీడా పరికరాలు వితరణ.

**కావలి మేజర్ న్యూస్:** కావలి రూరల్ మండలం సిరిపురం ప్రాథమికోన్నత పాఠశాలలోచీడి పోతుల యలమందయ్య ద్వితీయ వర్ధంతి సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి కుమారుడు చీడిపోతు హరిబాబు వారి తండ్రి జ్ఞాపకార్థంగా పాఠశాల లకు పదివేల రూపాయలు విలువచేసే క్రీడా పరికరాలను వితరణగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం కూడా మా తండ్రి జ్ఞాపకార్థం ఏదో ఒక కార్యక్రమాన్ని చేయడానికి సహకరిస్తున్న తోటి ఉపాధ్యాయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని విజయలక్ష్మి మరియు ట్రస్ట్ ప్రతినిధులు బూచి మధుసూదన్ రావు అభిరామ్ మరియు ఉపాధ్యాయులు మధు, భాస్కర్ నారాయణ, వై వెంకటేశ్వర్లు ,నళిని గ్రేస్, అనిల్, సుబ్బరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## కేంద్ర బృందం రోడ్లు పంట పొలాల పరిశీలన



**కోట, మేజర్ న్యూస్** మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను రోడ్లను పరిశీలనకు విచ్చేసిన కేంద్ర బృంద సభ్యులు విద్యుత్ శాఖ సహాయ సంచారకురాలు మీనా హుడా, జాతీయ రహదారుల చీఫ్ ఇంజనీర్ రాకేష్ కుమార్ పరిశీలించారు. గురువారం మండలంలోని ఉనుగుంటపాలెం పంట పొలాలను, రోడ్లను వారు పరిశీలించి స్థానిక రైతులతో మాట్లాడారు. తుఫాన్ ప్రభావంతో స్వర్ణముఖి,మామిడి కాలువ పొంగి రోడ్లు తెగిపోవడంతో వరి నాట్లు వేసిన పొలాలు కొట్టుకు పోయాయి. ఇసుక, మట్టి, రాళ్ళు మేటలు వేయడంతో వ్యవసాయ భూములు ఎందుకు పనికి రాకుండా పోయాయని వాటిని చదును చేయడానికి చాలా ఖర్చు అవుతుందని నష్టాన్ని గుర్తించి ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు కేంద్ర బృందం ఎదుట వాపోయారు. అనంతరం విద్యానగర్ లోని మునిగిపోయిన విద్యుత్ సబ్ స్టేషన్ పరిశీలించారు. కేంద్ర బృందంతో పాటు గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్, ఆర్టీవో కిరణ్ కుమార్, డి ఆర్ ఓ పెంచల కిషోర్, డి ఈ లు , ఈ ఈ లు, తాసిల్దార్ పద్మావతి ,ఎంపీడీవో భవాని ,ఎంఈఓ మస్తానయ్య, జిల్లా , అన్నీ శాఖల మండల అధికారులు, గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం పనులను తనిఖీచేసిన మున్సిపల్ కమిషనర్.జి శ్రావణ్ కుమార్.



**కావలి మేజర్న్యూస్:** కావలి పట్టణంలో గురువారం మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్ కుమార్ ఆకస్మిక తనిఖీలలో భాగంగా వై నందనప్రెస్ వీధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు నిర్వర్తిస్తున్న విధులను తనిఖీ చేశారు అనంతరం అక్కడ పారిశుధ్యాన్ని పరిశీలించి అనంతరం కమిషనర్ మాట్లాడుతూ, పట్టణ ప్రజలకు తమ గృహాల్లో వచ్చిన చెత్తను మరియు పులి చెత్తను వేరుగా చేసి మీ దగ్గరకు వచ్చే పారిశుద్ధ్య కార్మికులకు అంది వాళ్ళని అంతేకాకుండా కాలవల్లో చెత్త వేసినప్పుడు డ్రైనేజీ వ్యవస్థ ఎక్కడెక్కడ ఆగిపోయి వర్షాకాలంలోమురుగునీరు రోడ్డుమీద ప్రవహించి ప్రజల అనారోగ్యానికి కారణం అవుతున్నారని సూచించారు. కాబట్టి ప్రతి ఒక్కరు కూడా ఇంటిలో ఉంచిన చెత్తను పారిశుద్ధ్య కార్మికులకు అందించి మాకు సహకరించాలని ఆయన తెలిపారు. లేని పక్షంలో శాఖ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కమిషనర్ తో పాటు వార్డు సానిటరీ మేస్త్రిలు సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

## నేడే డయల్ యువర్ డియం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి .డి ఎం రాపూరు శ్రీనివాసులు.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో పాల్గొని తమ గ్రామాలకు ఆర్టీసీ సమస్యలపై తమ అమూల్య సలహాలు ఇవ్వాలని ఆర్టీసీ డిఎం రాపూర్ శ్రీనివాసులు తెలిపారు. డిసెంబర్ 15వ తేది శుక్రవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డియం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. కావున ప్రజలు, ప్రయాణికులు 9959225643 నెంబర్ కు ఫోన్ చేయడం ద్వారా ఈ కార్యక్రమం లో పాల్గొని తమ యొక్క అమూల్యమైన సూచనలు, సలహాలు ఇచ్చి, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించుటకు సహకరించాలని కోరారు. కావలి డిపో పరిధిలోని ప్రాంతాల ప్రజలు ఈ కార్యక్రమం లో పాల్గొని తమ సమస్యలను తెలపాలని, ఆర్టీసీ కల్పిస్తున్న సౌకర్యాలు , పథకాలు , రాయితీల గురించి తెలుసుకుని కావలి డిపో అభివృద్ధికి దోహదపదాలని డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు పేర్కొన్నారు.

# ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీక అమరజీవి పొట్టి శ్రీరాములు



## - నేడు పొట్టి శ్రీరాములు వర్ధంతి

**కొండాపురం, మేజర్ న్యూస్ ::** ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణత్యాగం చేసి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన పొట్టి శ్రీరాములు ఖ్యాతి అజరామరమని సీనియర్ ఉపాధ్యాయుడు చల్లా చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. నేడు పొట్టి శ్రీరాములు వర్ధంతి. 1901 మార్చి 16న జన్మించిన పొట్టి శ్రీరాములు స్వస్థలంహొప్రకాశం జిల్లా పడమటి పల్లి. 1938 నుండి పొట్టి శ్రీరాములు సోదరుడు పొట్టి రంగయ్య గారితో కలిసి బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామంలో నివసించి అనేక సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ గ్రామములో అమరజీవి స్మారక భవనం కూడా ఏర్పాటు కాబడి ఉంది. శానిటరీ ఇంజనీరింగ్ చదివిన పొట్టి శ్రీరాములు కొన్నాళ్లపాటు రైల్వేలో ఉద్యోగం చేశారు. తర్వాత ఉద్యోగానికి రాజీనామా చేసి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనేందుకు సబర్మతి ఆశ్రమంలో చేరారు. మహాత్మా గాంధీకి ప్రియ శిష్యుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని పలుమార్లు జైలు శిక్ష అనుభవించారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అక్టోబర్ 19, 1952 మద్రాసులోని బులుసు సాంబమూర్తి ఇంటి నందు ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. 58 రోజులు దీక్ష కొనసాగించి డిసెంబర్ 15న ఆశయ సాధనలో ప్రాణాలర్పించారు. తదనంతరం జరిగిన పరిణామాలతో 1953 నవంబర్ 1న కర్నూలు రాజధానిగా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటయింది. 2008న నెల్లూరు జిల్లాకు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా పేరు మార్చారు. సత్యం, అహింస , హరిజనోద్ధరణ ఆశయ సాధన తో జీవించిన పొట్టి శ్రీరాములు త్యాగాలను జనులు మరుస్తున్నారు. ఆయన ఆశయాలను, త్యాగాలను మరుగున పడేస్తున్నారు. ఆయన వర్ధంతి వేళ ఆయన త్యాగాలను స్మరించుకోవడం ప్రతి తెలుగువారి కర్తవ్యం.

## ఎస్సీ వర్గీకరణ సాధించేవరకు

# మా పోరాటం ఆగదు: ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు ఐమూరి మహేష్ పిలుపు.



**బోగోలు మేజర్ న్యూస్:-**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు ఈనెల 18వ తేదీన నెల్లూరు పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ నందు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎం ఎస్ ఎఫ్ లతో పాటు అన్ని విభాగాలకు జిల్లాస్థాయి నూతన కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందని. 19వ తేదీ నుండి బోగోలు మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ కమిటీలు మరియు మండల కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు సభ్యులు తెలిపారు. మండల స్థాయి గుర్తింపు గల నేతలను జిల్లాస్థాయిలో నియమించడం జరుగుతుందన్నారు. కావున ఈ కార్యక్రమానికి సదరు సభ్యులు విచ్చేసి జిల్లా స్థాయి కమిటీ సమావేశానికి హాజరుకావాలని పిలుపునిచ్చారు. గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న మాదిగ చట్టాల ఆకాంక్షను గత నెల 11న సికింద్రాబాద్ లో జరిగిన మాదిగ విశ్వరూప మహాసభకు ప్రధాని నరేంద్ర మోదీ హాజరై ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ లోని వైసిపి, టిడిపి నాయకులు నోరు మెదపకపోవడం బాధాకరమని అన్నారు. కావున జిల్లాలోని మండలంలోని గ్రామాలలోని ఎస్సీ వర్గీకరణ సాధించేవరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

# కదిరినాయుడుపల్లిని సందర్శించిన ఎన్నారై

**మర్రిపాడు మేజర్ న్యూస్:** మర్రిపాడు మండలంలోని కదిరినాయుడు పల్లి గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు రామిరెడ్డి శ్రీనివాసులరెడ్డి కదిరినాయుడు పల్లి ఉన్నత పాఠశాలను గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా తమ ద్వారా నడపబడుతున్న రామిరెడ్డి గంగిరెడ్డి,రామలక్ష్మమ్మ చారిటబుల్ ట్రస్ట్ మరియు సుజాతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల్లో నిర్వహించబడుతున్న కార్యక్రమాల అమలు తీరును సమీక్షించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్య ద్వారానే జీవితాల్లో వెలుగులు వస్తాయని,ఈ ప్రాంత విద్యాభివృద్ధికి తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని,వైద్య పరంగా ఇబ్బందులు పడుతున్న వారికి కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఈ సందర్భంగా సమావేశమునకు విచ్చేసిన విద్యార్థుల తల్లిదండ్రుల ద్వారా విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు.వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి మాట్లాడుతూ పై రెండు ట్రస్ట్ ల ద్వారా కదిరి నాయుడు పల్లి కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల అభివృద్ధికి ప్రతి సంవత్సరం దాదాపు పది లక్షల మేర ఖర్చు చేస్తున్నారని,వారి ఆశయాలకు అనుగుణంగా విద్యార్థుల అభ్యున్నతికి



తాము నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు.అనంతరం కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయులు,గ్రామస్తులు,తల్లిదండ్రులు,విద్యార్థులు వారిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సుజాతమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు శ్రీధర్ రెడ్డి,ఎంఆర్జీ రాజేంద్ర కుమార్,కాంప్లెక్స్ సెక్రటరీ విజయభాస్కర్ రెడ్డి,మహిమలూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇస్మాయిల్,విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు అచ్చమ్మ,ఉపాధ్యాయులు,గ్రామస్తులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను బాధితులకు జగనన్న

## భరోసా పంపిణీ.

**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు మండల పరిధిలోని జమీన్ కొత్తపాలెం పంచాయితీ పరిధిలోని తుఫాన్ బాధితులకు గురువారం మధ్యాహ్నం జగనన్న భరోసా కింద నగదు పంచాయతీ ఉపసర్పంచి మారం రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వాకాడు సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ ప్రాంతానికి వచ్చి తుఫాన్ వలన జరిగిన నష్టాన్ని స్వయంగా పరిశీలించి, బాధితులకు పరిహారం ప్రకటించారు. ఆ విధంగానే నేడు బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. భారీ



వర్షాలు, వరదలు వచ్చినప్పుడు ఉప సర్పంచ్ మారం రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఎంతో బాధ్యతగా, క్రియాశీలకంగా వ్యవహరిస్తూ, బాధితులను ఆదుకోవడంలోను, ప్రాణ నష్టం,ఆస్తి నష్టం నివారణలోను విద్యుత్ సౌకర్యం పునర్ధరణ లోను, క్రియాశీలకంగా వ్యవహరించారని కిరణ్ కుమార్ రెడ్డిని దామోదర్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలోవాకాడు జడ్పిటిసి రౌతు రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వాటంగారి వెంకటరమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తపాలా ఉద్యోగుల ఆందోళన




**ఉదయగిరి మేజర్ న్యూస్.**దేశ వ్యాప్తంగా పోస్టల్ ఉద్యోగులు నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా గురువారం ఉదయగిరి తపాలా కార్యాలయ సిబ్బంది ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జీడీఎస్ ఉద్యోగుల సంఘ కావలి బ్రాంచ్ కార్యదర్శి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కమలేష్ చంద్ర కమిటీలోని సానుకూల సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బ్రాంచ్ పోస్టాఫీసులను 8 గంటల పనిదినాలుగా చేసి డిపార్టుమెంట్లో విలీనం. చేయాలన్నారు జీడీఎస్లకు రెగ్యులర్ ఉద్యోగులతోపాటు జీతాలు, బెనిపిట్స్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కు మార్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ద్వితీయ వర్ధంతి సందర్భంగా పాఠశాలకు క్రీడా

## పరికరాలు వితరణ.



**కావలి మేజర్ న్యూస్:** కావలి రూరల్ మండలం సిరిపురం ప్రాథమికోన్నత పాఠశాలలోచీడి పోతుల యలమందయ్య ద్వితీయ వర్ధంతి సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి కుమారుడు చీడిపోతు హరిబాబు వారి తండ్రి జ్ఞాపకార్థంగా పాఠశాల లకు పదివేల రూపాయలు విలువచేసే క్రీడా పరికరాలను వితరణగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం కూడా మా తండ్రి జ్ఞాపకార్థం ఏదో ఒక కార్యక్రమాన్ని చేయడానికి సహకరిస్తున్న తోటి ఉపాధ్యాయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని విజయలక్ష్మి మరియు ట్రస్ట్ ప్రతినిధులు బూచి మధుసూదన్ రావు అభిరామ్ మరియు ఉపాధ్యాయులు మధు, భాస్కర్ నారాయణ, వై వెంకటేశ్వర్లు ,నళిని గ్రేస్, అనిల్, సుబ్బరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాలిరెడ్డిపాలెం లో

## కేంద్ర బృందం పరిశీలన

**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు మండలం లో మిచౌంగ్ తుఫాను వరదలు కు సంభవించిన భారీ నష్టాలును గురువారం కేంద్ర బృందం అధికారులు పరిశీలించారు. వాకాడు మండల%శీ% బాలిరెడ్డి పాలెం గ్రామంలో స్వర్ణముఖి నదికి భారీ గండి ఏర్పడి భారీ నష్టం జరిగింది. ఆ ప్రాంతంలోనే మూడు ఇల్లులు కొట్టుకుపోయాయని తెలియజేయడంతో ఆ ప్రదేశాలను పరిశీలించేందుకు కేంద్ర బృందంతోపాటు, గూడూరు శాసనసభ్యులు వెలగపల్లి వరప్రసాదరావు, గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్, స్థానిక తాసిల్దార్ నరసింహారావు, వివిధ శాఖ అధికారులు,వాకాడు సొసైటీ అధ్యక్షులు కొడవలూరు దామోదర్ రెడ్డి, స్థానిక నేతలు ఉన్నారు, కేంద్ర బృందం అధికారులు ఆ ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించి వారి వద్ద వివరాలు తీసుకున్నారు, అదే విధంగా మండల స్థాయిలో జరిగిన పూర్తిస్థాయిలో నష్టాన్ని గురించి కూడా అధికారుల నాయకులు వివరించారు. దామోదర్ రెడ్డి కేంద్ర బృందానికి వివరిస్తూ 30 సంవత్సరాల నుండి అనేకసార్లు వచ్చిన తుఫాను, వరదలకు అనేక సార్లు ఈ ప్రాంతాలు ఎదుర్కోవడం జరిగిందని, మిచౌంగ్ తుఫాన్తో స్వర్ణముఖి నదికి గండి పడడం ప్రధాన కారణం హై లెవెల్ వంతెన లేకపోవడం, స్వర్ణముకి నదికి ఇరువైపులా కట్టలు లేకపోవడం వలన, మండలంలోని భారీ స్థాయిలో పంట పొలాలకి నష్టం జరిగిందని తెలియజేశారు,

**కేంద్ర బృందానికి టిడిపి నాయకులు వినతి**

మిచౌంగ్ తుఫాను వరదల కారణంగా వాకాడు మండలంలో భారీ స్థాయిలో రైతులు నష్టపోయారని, బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని,కేంద్ర బృంద అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించి వేసి బాధితులను ఆదుకోవాలని తెలుగు దేశం పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు.ఆయన వెంట టిడిపి నాయకులుదోసకాయల కృష్ణమూర్తి,తిరుమూరు శ్రీనివాసుల రెడ్డి,తుమ్మల మోహన్ నాయుడు,కుంచం దయాకర్,పట్రంగం అరుణ్ బాబు తదితరులు ఉన్నారు.

# అంగన్‌వాడి వర్కర్లపై ప్రభుత్వం కన్నెర్ర




- పిచ్చుకపై బ్రహ్మాస్త్రం
- కనీస వేతనం కోరితే!
- సచివాలయ సిబ్బందిచే దౌర్జన్యం
- గ్రామాల్లో ప్రజల నుంచి వ్యతిరేకత
- ఆందోళనకు ప్రతిపక్షాల మద్దతు

**గూడూరు, మేజర్‌న్యూస్** ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రజలకు చేరువై నిత్యం తమ సమస్యలను పక్కన పెట్టి పేదల కోసం కష్టించి పని చేసే కార్మికులపై ప్రభుత్వం కన్నెర్ర చేయడంపై సర్వాత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గురువారం సాయంత్రం పై అదికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది కొన్ని చోట్ల కేంద్రాలకు తాళాలు పగుటలగొట్టే యత్నాలను ప్రజలు అడ్డుకున్నట్లు తెల్సింది. రెండు రోజులుగా అంగన్‌వాడి వర్కర్లు తమ కోర్కెల సాధన కోసం ఆందోళన బాట పట్టారు. పాఠశాలలను మూసి వేసి డివిజన్ కేంద్రాలు, ఐసిడిఎస్ కార్యాలయాల వద్ద తమ ఆందోళన కొనసాగిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా పాదయాత్ర చేస్తున్న సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వానికి మొరపెట్టుకుంటూ వచ్చారు. అయితే ముఖ్యమంత్రి అయిన తర్వాత తాను పెంచిన 1000 రూపాయలే ఎక్కువ అన్నట్లు వ్యవహరిస్తుండడం విడ్డూరంగా ఉంది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో నేరుగా ప్రజలకు చేరుతున్నది అంగన్‌వాడీల ద్వారానే అన్నది నగ్న సత్యం. అంగన్‌వాడి కేంద్రాల్లో వర్కర్లు వెట్టి చాకిరీ చేయిస్తూ వాళ్లకి ఇవ్వాల్సిన గౌరవ వేతనం కూడ సక్రమంగా ఇవ్వకుండా వేధించడం ఎంత వరకు సబబని ప్రశ్నిస్తున్నారు. సుప్రీంకోర్టు సైతం అంగన్‌వాడి వర్కర్ల న్యాయమైన కోర్కెలను పరిగణలోకి తీసుకుని కనీస వేతనం 26 వేల రూపాయలు చేయాలని ఆదేశించినా పట్టించు కోకుండా నిర్లక్ష్యంగా వ్యవహిస్తున్నారు. 2017 నుంచి వర్కర్లకు ఇవ్వాలని కరువు భత్యం, ప్రయాణ ఖర్చులు కూడ చెల్లించడం లేదని వాపోతున్నారు. ఇలాంటి తరుణంలో పాదయాత్రలో అంగన్‌వాడిలకు అన్ని విధాల ఆదుకుంటామని చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇతం దారుణంగా వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. సచివాలయ సిబ్బందిచే అంగన్‌వాడి కేంద్రాలను స్వాధీనం చేసుకునేందుకు అధికారులు ఆదేశాలు జారీ చేయడం విశేషం. సచివాలయ సిబ్బంది ఆద్వర్యంలో బాలింతలు, గర్భవతులు, చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ చేయాలని ఆదేవించినట్లు తెల్సింది. ప్రాథమిక పాఠశాలల మద్యాహ్న భోజన ఏజెన్సీల ఆద్వర్యంలో ఆహారం ఇవ్వాలని పేర్కొన్నట్లు తెల్సింది. మండల అభివృద్ధి అధికారులు సచివాలయ సిబ్బందికి మౌఖిక ఆదేశాలు ఇస్తూ కార్యకర్తల నుంచి కేంద్రాలు స్వాధీనం చేసుకోవాలని తాళాలు ఇవ్వకుంటే గ్రామస్తులు సమక్షంలో తాళాలు పగులుగొట్టి స్వాధీనం చేసుకోవాలనడంతో గ్రామాల్లో ఆందోళన నెలకుంది. అంగన్‌వాడగి వర్కర్లకు మద్దతుగా కొన్ని గ్రామాల్లో అధికారులకు నిరసన ఎదురైంది. అధికారుల సూచనలకు మద్యాహ్న భోజన ఏజెన్సీలు కూడ నిరాకరించినట్లు తెల్సింది. ఇప్పటికే తమకు సక్రమంగా బిల్లులు చెల్లించకుండా తాత్సారం చేస్తూ ఇపుడు అదనపు భారం మోయలేమని పేర్కొంటున్నారు. మరోపక్క అంగన్‌వాడి వర్కర్లకు ఇప్పటికే మద్దతు ప్రకటించిన ప్రతిపక్షాలు గ్రామీణ స్థాయి నుంచి ఆందోళన చేసేందుకు సిద్ధమౌతున్నట్లు సమాచారం. ప్రభుత్వం ఇప్పటికైనప మొండి వైఖరి వీడి అంగన్‌వాడి వర్కర్ల న్యాయమైన కోర్కెలను సహృదయంతో పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## నెల్లూరు ప్రజా ప్రతినిధులారా....75 శాతం స్థానికత కోటా తో ఉద్యోగాలు పొందిన

# యువత చిట్టా బహిరంగ పరచండి.



- కాకర్ల తిరుమల నాయుడు,

తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు

**నెల్లూరు,మేజర్‌న్యూస్:**తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు కాకర్ల.తిరుమల నాయుడు నెల్లూరు నగరం లోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం నందు విలేఖరుల సమావేశం ను నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 2.3 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల ను భర్తీ చేస్తానని గత ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి యువత ను నిండా ముంచారు.పరిశ్రమల్లో 75శాతం ఉద్యోగాలు స్థానికులకే అన్న జగన్ హామీ నీటి మూట గా మారింది.ప్రతీ ఏడాది జనవరి లో జాబ్ కేలండర్ విడుదల చేస్తానని యువత ను నమ్మించి ఏటా సాక్షి కేలండర్ విడుదల చేసిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి4.5 ఏళ్ళ వైసీపీ పాలన లో జగన్మోహన్ రెడ్డి అసమర్థత తో నిరుద్యోగులు నిండా మునిగారు.పట్టభద్రుల నిరుద్యోగం పై కేంద్రం విడుదల చేసిన నివేదిక లో వైసీపీ పాలన లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బీహార్ రాష్ట్రాన్ని వెనక్కు నెట్టి ప్రథమ స్థానం కి చేరుకోవడం దురదృష్టకరం. లక్ష ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉండగా 10 వేల ఉద్యోగాల మంజూరుకు ప్రభుత్వం పరిమితం అయింది. ప్రభుత్వం ఇచ్చిన 26,400 ఉద్యోగ నియామక ప్రకటనలు పెండింగ్ లో ఉన్నాయి.ఎన్నికలు సమీపిస్తున్న వేళ మరో మారు నిరుద్యోగులను మోసగించేందుకు వైసీపీ ప్రభుత్వం సిద్ధం అవుతోంది. ఇందులో భాగంగా మొక్కుబడి గా 897 ఉద్యోగాల భర్తీ కి ప్రకటన ను విడుదల చేసింది.

రాష్ట్రం లో 77,96,889 ఉపాధి హామీ కార్డులను తొలగించారని కేంద్రం గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి సాధ్వీ నిరంజన్ జ్యోతి పార్లమెంట్ సమావేశాల్లో ప్రకటించడం ద్వారా యువత ఉపాధి అవకాశాలపై వైసీపీ ప్రభుత్వ చిత్తశుద్ధి ఏ పాటిదో తేట తెల్లం అయింది. అధికారం లోకి వచ్చిన 4 నెలల్లో లక్ష ఉద్యోగాలు, 4.5 ఏళ్లలో 6 లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్టు జగన్ ప్రచారం చేస్తున్నారు. కానీ వాస్తవ పరిస్థితి అందుకు విరుద్ధం గా ఉంది.

24 శాతం నిరుద్యోగత తో దేశం లోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొదటి స్థానం లో ఉంది. ఉన్నత చదువులు చదివిన యువత ఉపాధి అవకాశాల కోసం పక్క రాష్ట్రాలకు తరలి పోతున్నారు.

ఉద్యోగ ప్రకటనలు రాక నిరుద్యోగ యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఉద్యోగ ప్రకటనలు మాని ఆడుదాం ఆంధ్రా అంటూ వారి జీవితాలతో ఆడుకునేందుకు జగన్ సిద్ధం అవుతున్నారు.

నిరుద్యోగుల పై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా యువత కు ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చాలి. లేని పక్షంలో ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు నిరుద్యోగులు సిద్ధం గా ఉన్నారని హెచ్చరిస్తున్నాం.

పై ఈ సమావేశం లో తెలుగుయువత నేతలు రమేష్ చౌదరి, వేణు, మార్కండేయులు, రఫీ, సాయి కుమార్, ప్రవీణ్, మనోజ్, అనిల్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## అదాని కృష్ణపట్నం పోర్టుకు గ్రీన్ టెక్ ఎన్విరాన్మెంట్ అవార్డు




**ముత్తుకూరు డిసెంబర్ 14( మేజర్ న్యూస్)** అదాని కృష్ణపట్నం పోర్టుకు 23వ గ్రీన్ టెక్ ఎన్విరాన్మెంట్ అవార్డును జమ్మూ కాశ్మీర్లో ఆదాని కృష్ణపట్నం పోర్టు ఎన్విరాన్మెంట్ హెడ్ డాక్టర్ జ్యోతి కి జ్యూరీ సభ్యులు ప్రధానం చేశారు.

పర్యావరణ పరిరక్షణకు కాలుష్య నియంత్రణ కు కృషి చేసినందుకు అదాని కృష్ణపట్నం పోర్టుకు 23వ గ్రీన్ టెక్ ఎన్విరాన్మెంట్ సంస్థ నిర్వహాకులు ఈ అవార్డును అందించడం జరిగింది. అదాని కృష్ణపట్నం పోర్ట్ పర్యావరణ పరిరక్షణకు కృషికి గాను గ్రీన్ టెక్ ఎన్విరాన్మెంటల్ అవార్డు రావడం ఎంతో అభినందనీయమని పోర్టు సీఈఓ జి జె రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ భద్రత తోపాటు కాలుష్య నియంత్రణకు అదాని కృష్ణపట్నం పోర్టు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. దీనిలో భాగంగానే అదాని కృష్ణపట్నం పోర్టు తో పాటు పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటడం వాటి సంరక్షణ బాధ్యత చేపడుతున్నట్లు ఆయన తెలిపారు .అదాని కృష్ణపట్నం పోర్టుకు గ్రీన్ టెక్ ఎన్విరాన్మెంట్ అవార్డు రావడం పట్ల పోర్ట్ ఉన్నతాధికారులు హర్షం వ్యక్తం చేశారు.

## రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలి

.. యానాది సంఘాల మహాకూటమి



**నెల్లూరు, కలెక్టరేట్ ( మేజర్ న్యూస్)** దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాల అవుతున్న యానాదుల జీవితాల్లో మాత్రం వెలుగులు నిండటం లేదని.. రాజ్యాధికారం దిశగా యానాదులు అడుగులు వేయాలని యానాది సంఘాల మహాకూటమి రాష్ట్ర అధ్యక్షులు బాపట్ల వెంకటపతి పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని స్థానిక టౌన్ హాల్ రీడింగ్ లో గురువారం యానాది సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారుతున్న తమ జీవితాలు మాత్రం మారడం లేదన్నారు. యానాది గిరిజన కుటుంబాలు అభివృద్ధి సంక్షేమం సాధించాలంటే యానాదులు అన్ని రంగాలలో రాణించాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని రంగాలలో రాణించాలంటే విద్యతోపాటు రాజకీయ రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యానాదుల కోసం ప్రత్యేకంగా యానాదుల కార్పొరేషన్ తక్షణమే అమలుపరిచి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. రానున్న ఎన్నికలలో గిరిజన యానాదుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ముందుకు వచ్చిన వారికే యానాదుల మద్దతు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో గిరిజన సంఘాల నాయకులు బిఎల్ శేఖర్, పొట్లూరి శ్రీనివాసులు, మాకాని వెంకటేశ్వర్లు, పొట్లూరు లక్ష్మయ్య, కళావతి, కత్తి పద్మ తదితరులు పాల్గొన్నారు.